శుక్రవారం, తెలంగాణ
15 ఆగస్టు 2025

# నినాదం

తెలంగాణ ప్రాంతీయం — నిఖార్సైన జర్నలిజం


## బిజెపి ఆధ్వర్యంలో త్రివర్ణ పతాకాల పంపిణీ



**చింతపల్లి, ఆగస్టు 14 (నినాదం)** ప్రతి ఇంటిపై జాతీయ త్రివర్ణ పతాక కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలో బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో త్రివర్ణ పతాకాలను గురువారం ఇంటింటికి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు సముద్రాల నగేష్,కుకుడపు రామకృష్ణ ,గౌడుగు శ్రీను ,ఎర్ర వెంకటయ్య, అభినవ్, తదితరులు పాల్గొన్నారు.

## మృతునికి నివాళులు అర్పించిన మాజీ మంత్రి



**వనపర్తి ప్రతినిధి, ఆగస్టు 14 (నినాదం)** గోపాల్ పేట మండలం బుద్దారం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు మడ్డి లచ్చగౌడ్ గురువారం మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి వారి నివాసానికి వెళ్లి పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి, సంతాపాన్ని వ్యక్తం చేశారు. మాజీ మంత్రి వెంట పరామర్శించిన వారిలో శ్రావణ్ కుమార్, మాజీ సర్పంచ్ వెంకటయ్య, మాజీ ఎంపీటీసీ శేఖర్ గౌడ్, ఏషమోని శేఖర్, రాచాల శ్రీను, చిక్కొంద్ర లక్ష్మయ్య, ఎండి.గౌస్,శంకర్, లచ్చ గౌడ్, వెంకటేష్ తదితరులు ఉన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు



**మహాదేవపూర్ ఆగస్టు 14, ( నినాదం):** పిఏసిఎస్ పాలకవర్గ కాల పరిమితిని గతంలో ఆరు నెలలు పెంచి మరో ఆరు నెలలు పొడిగించినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ పిఏసిఎస్ చైర్మన్ చల్లా తిరుపతిరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. గురువారం నాటికి ప్యాక్స్ పాలకవర్గం కాలపరిమితి ముగుస్తుండటంతో రాష్ట్ర ప్రభుత్వం మరో ఆరు నెలలు కాల పరిమితి పెంచినందుకు గాను ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కు, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు కూడా ఆయన ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

## ఎస్సైగా మోహన్ బాబు బాధ్యతల స్వీకరణ




**హుజూర్ నగర్ ఆగస్టు 14 ( నినాదం ):** హుజూర్ నగర్ పట్టణ పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ గా బండి మోహన్ బాబు గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన ఎస్సై ముత్తయ్య సాగర్ కి బదిలీపై వెళ్లగా. 2014 బ్యాచ్ కి చెందిన బండి మోహన్ బాబు నల్గొండ విఆర్ నుండి హుజూర్ నగర్ పోలీస్ స్టేషన్ కి బదిలీపై వచ్చారు ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తామన్నారు ఆసాంఘిక కార్యక్రమాలు, జూదం, అక్రమ మద్యం తయారీ వాటిపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. పోలీస్ సిబ్బంది, పలువురు నాయకులు నూతన ఎస్సై కి శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఏసిఇ మెంబర్‌గా ప్రభాకర్ ఎన్నిక





**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఆగస్టు 14 ( నినాదం) :** ఆంగ్లకన్ క్లర్జ్ ఎపిస్కోపల్ ఆఫ్ డయాసిస్ మీడియా కమ్యూనికేషన్ మెంబర్ గా బిషప్ డాక్టర్ దుర్గం ప్రభాకర్ ఎన్నికయ్యారు. గురువారం నెల్లూరు పట్టణ కేంద్రంలో జరిగిన అంతర్జాతీయ హౌస్ ఆఫ్ బిషప్స్ నాలుగవ సమావేశంలో రెవరెండ్ సిహెచ్ విజయమోహన్ రావు ,హైదరాబాద్ బిషప్ సిహెచ్ ప్రవీణ్ ఆయనను ఏకగ్రీవంగా నియమించారు. ఈ సందర్భంగా దుర్గం ప్రభాకర్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించినందుకు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిషప్ ఎల్లం జాన్ కాంతారావు, జాకబ్ రాజు, దయానంద్, సమర్పణ కుమార్ ,క్రిస్టోఫర్ రూబెన్, క్రాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

### గంజాయి సేవించినా

## జైలు జీవితం ఖాయం

**నల్లగొండ డి.ఎస్.పి శివప్రసాద్ రెడ్డి**



**నల్లగొండ ప్రతినిధి ఆగస్టు 14( నినాదం ):** జీవితాలను సర్వనాశనం చేసే గంజాయి మహ మ్మారిని సమాజం నుంచి పారద్రోలెందుకు నల్లగొండ పోలీసు కృత నిశ్చయంతో పాటు పడుతుందని నల్లగొండ సబ్ డివిజనల్ పోలీస్ అ ధికారి శివరాం రెడ్డి స్పష్టం చేశారు. గురువారం నల్లగొండ టౌన్ పోలీస్ స్టేషన్ పరిదిలో మెరుపుదాడులలో గంజాయి సేవిస్తూ, విక్రయిస్తున్న పట్టు బడిన 10 మంది యువకులను రెండు వే ర్వేరు కేసులలో అరెస్ట్ చేసి రిమాం డ్ కు తరలించినట్లు ఆయన తెలి పారు. సుమారు రూ. 30 వేలు వి లువ చేసే 1.65 కిలోల గంజాయి స్వాదీనం చేసుకున్నగంజాయి సేవిస్తున్న, అమ్ముచున్న నలుగురి రిమాండ్, జైలుకు తర లించినట్లు, గంజాయి సేవించిన 6 గురికి రిహాబిటేషన్ సెంటర్ కు తర లించి కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగిం దన్నారు. అనంతరం ఆయన మీడియా తో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ప్ర భుత్వం ప్రతిష్ఠాత్మికంగా తీసుకొన్న మాదకద్రవ్యాల నిర్మూలనలో భాగ 0గా, ఆస్తి సంబందిత నేరాలను అ రికట్టుటలో మరియు చేధించుటలో భాగంగా నల్గొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆదేశాల మేరకు న ల్గొండ డీఎస్పీ కె. శివరాంరెడ్డి ఆద్వ ర్యంలో మునుగోడ్ రోడ్ లో గంజా యి సేవిస్తూ, అమ్ముచున్న నలుగు రిని, మిర్యాలగూడ రోడ్డులో జూబ్లీ హిల్స్ కాలనీ సమీపమున గంజా యి సేవిస్తున్న ఆరుగురిని పట్టుబడి చేసి కేసు నమోదు చేసినట్లు చెప్పా రు.సదరు కేసును వన్ టౌన్ ఇన్స్పెక్టర్ రాజ శేఖర్ రెడ్డి ఆ ద్వర్యంలో నల్గొండ 1 టౌన్ యస్ ఐలు జె. గోపాల్ రావు, కె. సతీష్, సిబ్బంది %ూూ×% వెంకటయ్య, ఏ ఎస్ ఐ వెంకటేశ్వర్లు, రబ్బాని, శకీల్, శ్రీకాంత్, శంకర్, ఆంజనేయులు, ర మాదేవి, మహేశ్వరి, సైదులు, శ్రీని వాస్ లను జిల్లా ఎస్పీ అభినందిం చారన్నారు. అక్రమ గంజాయి, మా దకద్రవ్యాలు సరఫరా చేసినా, అ మ్మినా, ఎవరైనా వినియోగించినా ఉపేక్షించేది లేదన్నారు. కాగా తల్లి తండ్రులు, కాలనీ పెద్దలు పోలీసులను సమాచారము ఇవ్వాలని, వా రి వివరాలు గోప్యంగా ఉంచుతా మని తెలిపారు.

# వాయు 'గండం'... వణుకుతున్న కోదాడ...







**ఎడతెరిపిలేని వర్షంతో పొంగుతున్న వాగులు వంకలు**

**తొలిత వేసిన వరి నాట్లు నీట మునక**

**పలు కాలనీలు జలమయం**

**ప్రోక్లైన్లతో మైదాన ప్రాంతానికి తరలింపు**

**సహాయక చర్యలు చేపడుతున్న అధికార గణం**

**కోదాడ,ఆగస్టు 14(నినాదం):** బంగాళాఖాతంలో వాయుగుండం ప్రభావంతో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో నియోజకవర్గంలోని వాగులు వంకలు పొంగిపొర్లుతుండగా కోదాడ పట్టణంలోని పలు కాలనీలు జలమయమయ్యాయి..కోదాడ అనంతగిరి చిలుకూరు మండలాల్లోని వాగులు పొంగిపొర్లుతుండగా ఇప్పటికే వేసిన నార్లు నీట మునిగాయి. ఇప్పటికే జిల్లా అధికారులు సూర్యాపేట నల్గొండ జిల్లాలను రెడ్ అలర్ట్ గా ప్రకటించారు. లోతట్టు ప్రాంతాలలోని ప్రజలను అధికారులు అప్రమత్తం చేస్తుండగా ప్రజలు మరింత జాగ్రత్తగా ఉండాలని అవసరమైతే తప్పితే ప్రయాణాలు చేయవద్దని డీఎస్పీ శ్రీధర్ రెడ్డి సూచించారు... ఇక కోదాడ పట్టణంలో కుంభవృష్టి కి లోతట్టు ప్రాంతాలలో ఉన్న శిరిడి సాయి నగర్ తులసి టౌన్షిప్ పలు కాలనీలలో జలమయమయ్యాయి... ఇక తమ్మర బండ పాలెం వాగు బ్రిడ్జికి సమాంతరంగా పొంగిపొర్లుతుంది.. ఎప్పుడు ఏం జరుగుతుందో తెలియని పరిస్థితి నెలకొన్నది.. .మున్సిపల్ అధికారులు బుధవారం రాత్రి అప్రమత్తమై శిరిడి సాయి నగర్ తులసి టౌన్షిప్ లలోని పలువురిని ప్రోక్లైలతో మైదాన ప్రాంతానికి తరలించారు.. పునరావాసం ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకున్నారు... మైనారిటీ గురుకుల పాఠశాల విద్యార్థులను ఇళ్లకు పంపించారు.. కోదాడ పెద్ద చెరువు పొంగుతుం డడంతో. అనంతగిరి కోదాడ రహదారి వరద ఉధృతికి వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. హుజూర్నగర్ వెళ్లే రహదారిలో బ్రిడ్జి పొంగిపొర్లు తుండడంతో శ్రీమన్నారాయణ కాలనీవాసులు తక్షణ చర్యలు చేపట్టాలని మున్సిపల్ అధికారులు కోరుతున్నారు.. కోదాడ మండల పరిధిలోని కూచిపూడి గ్రామంలో అం తరంగా వాగుపొంగిపొర్లుతూ ఉండడంతో రాకపోకలు నిలిచిపో యాయి.. మరో రెండు రోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉండడంతో ప్రజలు మరింత జాగ్రత్తగా ఉండాలని అధికారులు సూచిస్తు న్నారు... కోదాడ డివిజన్లో ఎడతెరిపిలేని వర్షంతో ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకుంటున్నామని అధికారులను అప్రమత్తం చేశామని ఆర్డీవో సూర్యనారాయణ స్పష్టం చేశారు.

## భారీ వర్షం ముందు జాగ్రత్తలు చేపట్టిన కాంగ్రెస్ నాయకులు, బిఎల్ఆర్ బ్రదర్స్



**మిర్యాలగూడ ఆగస్టు 14 (నినాదం)** గత రెండు రోజులుగా మిర్యాలగూడలో కురిసిన అకాల భారి వర్షాల కారణంగా ముంచెత్తిన కాలువలు వరదలు ప్రజలకు ప్రమాదంగా మారకుండ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ ఆదేశాలతో రంగంలోకి దిగిన కాంగ్రెస్ నాయకులు, బిఎల్ఆర్ బ్రదర్స్ నియోజకవర్గ వ్యాప్తంగా పట్టణంలో, అన్ని మండలాలలో డ్రైనేజ్ కాలువలను, కాలువల వరదనీటిని మళ్ళించి జేసీబీలతో శుభ్రం చేయించారు. అలాగే ప్రమాదకరంగా ఉన్న గుంతలను పూడ్చారు దీంతో ప్రజలు వారిని అభినందించారు. గతంలో వర్షాలు వచ్చినప్పుడు వరద నీటితో చాలా ఇబ్బందులు పడేవారు, అత్యవసర సమయంలో కాంగ్రెస్ నాయకులు ప్రజల పక్షాన నిలబడ్డారని హర్షం వ్యక్తం చేసారు. పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు చిలుకూరు బాలు, దేశిడి శేఖర్ రెడ్డి, గంధం రామకృష్ణ, ఎండి.మొయిజ్, షేక్ అబ్దుల్లా, గుండు నరేందర్, గాలం శ్రీనివాస్, కిరణ్, నర్సింహారెడ్డిలు సహాయక కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

## ఉధృతంగా ప్రవహిస్తున్న వాగులను దాటే ప్రయత్నం చేయొద్దు

### వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశం



వనపర్తి రోడ్డుకు అడ్డంగా నీటి ప్రవాహం

**వనపర్తి ప్రతినిధి, ఆగస్టు 14 (నినాదం)** ఉధృతంగా ప్రవహిస్తున్న చెరువులు, వాగులను పాదచారులు, వాహనాలు దాటే ప్రయత్నం చేయవద్దని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు. జిల్లాలో భారీ వర్షాల వల్ల చెరువులు, వాగులు పొంగి పొర్లుతున్న నేపథ్యంలో కలెక్టర్ గురువారం వనపర్తి మండలం అంకూర్ గ్రామం వద్ద రోడ్డుపై నుంచి ప్రవహిస్తున్న వాగు ఉధృతిని స్వయంగా పరిశీలించారు. బుద్ధారం కుడి కాలువ పొంగి పోర్లడంతో ఇరిగేషన్ శాఖ అధికారులు జంగమాయపల్లి, బలిజ పల్లి చెరువుల ద్వారా నీటి అలుగు పారి అంకూరు వద్ద ఘనపూర్ కొనసాగుతుంది. ఉధృతంగా పారుతున్న నీటిని పరిశీలించిన కలెక్టర్ రెండు వైపుల పోలీస్ సిబ్బంది నిలబడాలని, పాదచారులు కాని, వాహనదారులు కాని, రోడ్డు దాటకుండా రోడ్డు మూసివేసి కాపలా కాయాలని ఆదేశించారు. రోడ్డుపై నుండి ప్రవాహం తగ్గే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని ఇరిగేషన్ శాఖ డిఈ ని ఆదేశించారు. జిల్లాలో ఎక్కడైనా కాజ్ వే ల ద్వారా, రోడ్డుపై నుంచి నీటి ప్రవాహం ఉంటే ప్రజలు రోడ్డు దాటే ప్రయత్నం చేయవద్దని హెచ్చరించారు. ఆర్డీఓ సుబ్రమణ్యం, ఇరిగేషన్ శాఖ డిఈ అబ్దుల్ గఫార్, ఆర్ఐ మధుసూదన్, ఇతర సిబ్బంది కలెక్టర్ వెంట ఉన్నారు

## అనంతగిరిలో ఘనంగా తిరంగ యాత్ర



**కోదాడ,ఆగస్టు 14(నినాదం):** ఎంతోమంది సమరయోధులు తమ ప్రాణాలను త్యాగం చేసి దేశానికి స్వాతంత్ర్యం సాధించి పెట్టారని, స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా వారందరినీ స్మరించుకోవడం మనందరి బాధ్యత అని హర్ ఘర్ తిరంగా యాత్ర అనంతగిరి మండల ఇంచార్జ్ వెంకటేష్ బాబు అన్నారు. స్వాతంత్ర్యం సిద్ధించి 78 ఏళ్లు పూర్తవుతున్న సందర్భంగా అనంతగిరి మండల కేంద్రంలో గురువారం భాజపా ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా యాత్ర చేపట్టారు. ఇందులో భాగంగా మహనీయులు అంబేద్కర్ సుభాష్ చంద్రబోస్ విగ్రహాలకు పూలమాల వ వేసి భాజపా నాయకులు, కార్యకర్తలు మువ్వన్నెల పతాకాలతో భారత్ మాతాకీ జై అంటూ నినాదాలతో ప్రదర్శన చేపట్టారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు చింతకుంట్ల సతీష్, జిల్లా నాయకులు వెంకటేశ్వర రెడ్డి, ప్రధాన కార్యదర్శి సిద్దయ్య, యాకూబ్ ,వికాస్ రెడ్డి ,ఓరుగంటి పురుషోత్తం, రాధాకృష్ణ ,కొల్లు రవి, శ్రీను, భూమా, శ్రీను, మారుతి కొండయ్య, భూత అధ్యక్షులు మండల నాయకులు జిల్లా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

### ది మిర్యాలగూడ కెమిస్ట్ డ్రగ్గిస్ట్

## అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక



మిర్యాలగూడ ఆగస్టు 14 (నినాదం)ది మిర్యాలగూడ కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నికలు బుధవారం నిర్వహించారు. పట్టణంలోని అసోసియేషన్ భవనంలో ఏర్పాటుచేసిన ఎన్నికల్లో మొత్తం 309 మంది సభ్యులకు గాను 300 మంది సభ్యులు ఓటు హక్కును వినియోగించుకున్నారు. అధ్యక్షుడిగా కొంపల్లి గోవర్ధన్ మూడవసారి ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శిగా కర్నాటి శ్రీధర్, ఉపాధ్యక్షుడిగా చిదురాల శ్రీనివాస్, కోశాధికారిగా నల్లమెట్ల నరేష్ యాదవ్, కార్యనిర్వాహక కార్యదర్శిగా రషీద్ లు ఎన్నికయ్యారు. ఎన్నికల్లో రెండు ప్యానల్ వారు పోటీ పడగా కొంపల్లి గోవర్ధన్ ప్యానెల్ సభ్యులు మొత్తం మెజార్టీ సాధించి గెలుపొందారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులను మండల దుకాణాల నిర్వాహకులు అభినందించారు.

### నేటి నుంచి ఎక్స్ రోడ్ పై

## జనగణమన జాతీయగీతం ఆలాపన

**చింతపల్లి, ఆగస్టు 14( నినాదం)** మండల అరవైశ్య సంఘం ఆద్వర్యంలో మండల కేంద్రంలోని ఎక్స్ రోడ్ వద్ద ఉన్న జాతిపిత మహాత్మా గాంధీ, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్. అంబేద్కర్ ల విగ్రహాలు ఉన్న చౌరస్తా వద్ద నేటి నుంచి ప్రతి రోజు ఉదయం 9:10 గంటలకు జాతీయగీతం జనగణమణ గీతాలాపన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు వందనపు ఆంజనేయులు తెలిపారు. ఈ కార్యక్రమ నిర్వాణకు బచ్చు సురేష్ చంద్ర, తెరట్టుపల్లి కిషోర్ కుమార్ లు 25116 రూపాయల విరాళం అందజేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## నిల్వ ఉన్న మురుగునీరు...

**కంపు కొడుతున్న పట్టించుకోరు...!**

**తక్షణమే చర్యలు తీసుకోవాలంటూ గ్రామస్తుల డిమాండ్**



**కోదాడ,ఆగస్టు 14(నినాదం):** మురుగునీరు నిల్వ ఉండడంతో దుర్వాసన వెదజల్లుతుందని అనంతగిరి మండలం ఖానాపురం గ్రామానికి చెందిన కాలనీవాసుల ఆరోపిస్తున్నారు. గ్రామంలోని ఐదవ వార్డులో వరదపు నీరు నిల్వ ఉండి కంపు కొంప పడుతుందనీ దీంతో వ్యాధులు ప్రభలే అవకాశం ఉందని వారు ఆరోపించారు. అంతేకాకుండా శానిటేషన్ నిర్వహించాల్సిన అధికారులు పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు. నీరు నిలవకుండా చోట ఆయిల్ బాల్స్ లేదా బ్లీచింగ్ పౌడర్ వంటి వేసే బాధ్యతను అధికారులు మరిచారని వారు ఆరోపించారు. అంతక కొండ గ్రామంలోని పాఠశాల ఆవరణలో మురుగునీరు కూడా నిల్వ ఉంటుందని చిన్నారులు ఆరోగ్య ప్రమాదంలో పడే అవకాశం ఉందని తక్షణమే సంబంధిత కార్యదర్శి చర్యలు తీసుకోవాలని కోరారు.. ఇది విషయమే పంచాయతీ కార్యదర్శి అక్షయ తేజను వివరణ అడగగా.... మురుగు నిల్వ ఉన్నచోట ఆయిల్ బాల్స్ వేయించేందుకు ఏర్పాటు చేస్తున్నామన్నారు. అంతేకాకుండా గ్రామం మొత్తం దోమల పిచికారి చేయనున్నామని గత రెండు రోజులకు కురుస్తున్న వర్షాల వల్ల పని కొంత మేర ఆలస్యమైందని తప్పనిసరిగా చర్యలు చేపడతామన్నారు.

### మానవత్వం చాటుకున్న

## మహిళా సంఘాలు

**పేద వృద్ధురాలు దహన సంస్కారాలకు ఆర్థిక సహాయం**



**కోదాడ,ఆగస్టు 14(నినాదం):**మహిళా సంఘం సభ్యులు మానవత్వం చాటుకున్నారు. కోదాడ మున్సిపాలిటీ పరిధిలోని 34 వార్డులో గల కొత్తపల్లి లక్ష్మమ్మ అనే వృద్ధురాలు గురువారం మృతి చెందిది . ఉండటానికి ఇల్లు కూడా లేని నిరుపేద కుటుంబం కావడంతో లక్ష్మమ్మ అంత్యక్రియలకు వార్డులోని సమభావన సంఘాల మహిళలు, ప్రజలు 8850 రూపాయల వృద్ధురాలి భర్త కొత్తపల్లి ముత్తయ్యకు ఆర్థిక సహాయం చేసి, ఆ కుటుంబానికి అండగా నిలిచారు. ఈ కార్యక్రమంలో మెప్మా రిసోర్స్ పర్సన్ చెరుకుపల్లి అఖిల, గంధం రాణి, సూరపల్లి సత్య కుమారి, మహిళా సంఘాల నాయకులు మాజీ మున్సిపల్ కౌన్సిలర్ గంధం యాదగిరి, కాంపాటి పుల్లయ్య, తదితరులు పాల్గొన్నారు

## అనురాగ్‌లో స్టార్ట్ ఆఫ్ సమ్మిత్ కార్యక్రమం




**కోదాడ,ఆగస్టు 14(నినాదం):** విద్యార్థులలో సాంకేతిక నైపుణ్యాన్ని మెరుగుపరుచుటకు అనంతగిరి మండల కేంద్రంలోని అనురాగ్ ఇంజనీరింగ్ కళాశాలలో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ విభాగం నందు స్టార్ట్ ఆఫ్ సమ్మిత్ డెమో డే ఎగ్జిబిషన్ లింకేజెస్ విత్ ఇన్నోవేషన్ అంబాసిడర్ కార్యక్రమాన్ని గురువారం ఐటి తృతీయ నాలుగో సంవత్సరం విద్యార్థులకు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు వారు తయారు చేసిన నూతన పరిశోధన అంశాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ తుమ్మల సురేష్ కుమార్, విభాగాధిపతి డాక్టర్ విజయ్ కుమార్, డాక్టర్ వడ్లమాని సుబ్రహ్మణ్యం, అధ్యాపకులు , పాల్గొని విద్యార్థులను అభినందించారు.

## పేద ఆర్యవైశ్యులకు అండగా నిలవాలి



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఆగస్టు 14 (నినాదం):** పేద ఆర్యవైశ్యులకు ఆపద వస్తే అండగా నిలవాలని శ్రీ వాసవి సేవా సమితి సూర్యాపేట జిల్లా అధ్యక్షులు, జిల్లా ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షులు బచ్చు పురుషోత్తం తెలిపారు. జిల్లా కేంద్రానికి చెందిన పేదింటి సరస్వతి పుత్రుడు కొణతం సాయి కార్తికేయ ప్రతిభ జూనియర్ కళాశాలలో ఎంపీసీ సెకండ్ ఇయర్ చదువుతున్నాడు. సాయి కార్తికేయ తండ్రి అనారోగ్యంతో మరణించడంతో తల్లి రోజు వారి పని చేస్తూ జీవనం కొనసాగిస్తూ సాయి కార్తికేయను చదివిస్తున్నారని ఇటీవల కార్తికేయ అమ్మమ్మ కూడా అనారోగ్యంతో మరణించడంతో ఆర్యవై శ్యుల సహకా రంతో దహన సంస్కారాలు సైతం నిర్వహించారు. వచ్చిన ఆర్థిక సహాయంతో దహన సంస్కారాలను నిర్వహించగా, మిగిలిన ఆర్థిక సహా యము రూ.20 వేల రూపాయలను సాయి కార్తికేయకు కాలేజీ ఫీజుగా అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సోషల్ మీడియాలో సమాచారం తెలుపగా ఎంతోమంది దాతలు స్పందించి ముందుకు రావడం హర్షనీయమని అన్నారు. ఆర్యవైశ్యుల్లో ఉన్న పేదలకు ఏ ఆపద వచ్చిన అండగా నిలిచి, సహాయ సహకారాలు అందించాలని కోరారు. అండగా నిలిచిన దాతలందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పురం నాగరాజు,సాయి కార్తికేయ లు ఉన్నారు.

# ప్రతి ఏటా ఇదే తంతు... వర్షం వస్తే రాకపోకల బంద్...

**ప్రమాదకరంగా కోదాడ పెద్ద చెరువు..ఉధృతంగా ప్రవహిస్తున్న అలుగు..**

**రాకపోకలకు అంతరాయం..హరిగోసపడుతున్న అనంతగిరి మండల ప్రజలు...**

**పట్టించుకోని నాయకులు... పెడచెవిన పడుతున్న అధికారులు...**

**పనులు మానుకొని ఇంటి వద్దనే ప్రజలు...**



**కోదాడ,ఆగస్టు 14(నినాదం):** ప్రభుత్వాలు మారుతున్న గత కొన్ని ఏండ్లుగా ఉన్న సమస్య మాత్రం పరిష్కారం కావడం లేదు. వాన ఒక రెండు గంటలకు వస్తే చాలు ఆ గ్రామాలకు కోదాడ పట్టణానికి సంబంధాలు తెగిపోతున్నాయి. ప్రమాదకరంగా కోదాడ పెద్ద చెరువు అలుగు మారుతున్న పాలకులు మాత్రం పట్టించుకోవడం లేదు. ప్రస్తుతం బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా బుధవారం కురిసిన వర్షానికి కోదాడ అనంతగిరి రహదారిలో ఐటిఐ కళాశాల సమీపంలో గల పెద్ద చెరువు అలుగు పొంగిపొర్లుతు రహదారిపైకి వరద నీరు రావడంతో అనంతగిరి మండల ప్రజలు కోదాడ పట్టణానికి వెళ్లేందుకు వీలు లేకుండా పోయింది. చాలామంది ప్రజలుకోదాడ పట్టణానికి వెళ్లి పనులు చేస్తుంటారు. కానీ అలుగు ప్రవాహం ఉధృతంగా ఉండడంతో చాలామంది పనులు మానుకొని ఇండ్ల వద్దనే ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది.

**ఆదమరిస్తే అంతే సంగతి..**

వంతెన నిర్మాణం జరగకపోవడంతో అలుగు వద్ద వాహనాలు అదుపు తప్పితే మాత్రం తమ ప్రాణాలను కోల్పోవాల్సి వస్తుంది. అలుగు కింది ప్రాంతంలో పెద్దపెద్ద బండరాల్లో ఉండడంతో ఈ ప్రాంతం వద్ద ప్రయాణికులు ప్రాణాలను అరచేతిలో పట్టుకొని ప్రయాణించాల్సి వస్తుంది. అనంతగిరి మండల వ్యాప్తంగా ఉన్న గ్రామీణ ప్రాంత ప్రజలు, కళాశాల విద్యార్థులు ప్రయాణికులు ఈ రహదారి విషయంలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గత వారం క్రితం కూడా వర్షం ప్రభావానికి అలుగు పోయడంతో వాహన రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడ్డాయి, అదే సమయంలో బైక్ అదుపుతప్పి కింద పడడంతో ఓ యువకుడికి తీవ్ర గాయాలయ్యాయి. పూర్తిస్థాయిలో వంతెన నిర్మాణం జరిపితేనే ఈ సమస్యకు పరిష్కారం దొరుకుతుందని ప్రజలు పాలకుల ను కోరుకుంటున్నారు.

### వంతెన నిర్మాణం జరపాలి

**గుండ్లపల్లి రామారావు,ఖానాపురం,అనంతగిరి మండలం**



కోదాడ పట్టణంలో ఓ ప్రైవేట్ బ్యాంకులో ఉద్యోగం చేస్తున్నాను. భారీ వర్షం వస్తే కోదాడ పెద్ద చెరువు అలుగు పోస్తుంది. మా గ్రామం నుండి కోదాడ పట్టణానికి వెళ్లడానికి వీలు లేకుండా పోతుంది. దీంతో పని మానేసుకుని ఇంటి వద్దనే ఉండాల్సి వస్తుంది. గురువారం సైతం వెళ్లేందుకు వీలు లేకపోవడంతో ఇంటి వద్దనే ఉన్నాను. ఇలా మండల వ్యాప్తంగా చాలామంది ప్రజలు విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వం స్పందించి వంతెన నిర్మాణం జరపాలి.

# స్వాతంత్ర్య వేడుకల ఏర్పాట్లు పరిశీలించిన కలెక్టర్ మను చౌదరి

**మేడ్చల్ మల్కాజిగిరి ప్రతినిధి, ఆగస్టు14 (నినాదం):** కలెక్టరేట్ ప్రాంగణంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించే ప్రాంతాన్ని, పరిసరాలలో చేపట్టిన స్వాతంత్ర్య దినోత్సవ ఏర్పాట్లను జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి హరిప్రియలతో కలిసి జిల్లా కలెక్టర్ పరిశీలించి పలు సూచనలు చేశారు. రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (పబ్లిక్ అఫైర్) డా. కె. కేశవరావు ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించి, పోలీసు గౌరవ వందనాన్ని స్వీకరించిన పిదప, జిల్లాలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాల ప్రగతి పై సందేశం ఇవ్వనున్నట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లాలో వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో స్వాతంత్ర్య వేడుకలలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా వాటర్ ప్రూఫ్ టెంట్లను ఏర్పాటు, అతిథులకు ఎక్కడ కూడా అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని, వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించాలన్నారు. ప్రోటోకాల్ నిర్వహణలో సమస్యలు రాకుండా చూడాలన్నారు. వేడుకలు సజావుగా సాగే



విధంగా మైక్ ఏర్పాటుతో పాటు విద్యుత్ కు అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు, గ్యాలరీలలో తగినన్ని కుర్చీలను సమకూర్చాలన్నారు, అలాగే స్టేజీని పూలతో సుందరంగా తీర్చిదిద్దాలన్నారు. అలాగే ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులకు ప్రశంసా పత్రాలను సిద్ధం చేయాలని కలెక్టర్



సూచించారు. వివిధ శాఖల వారు ఏర్పాటు చేస్తున్న స్టాళ్లను కలెక్టర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ పరిపాలన అధికారి రాంమోహన్, జిల్లా సివిల్ సప్లై అధికారి శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా విద్యాశాఖాధికారి విజయకుమారి, ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# స్వర్గీయ గూడెం విష్ణువర్ధన్ రెడ్డి జయంతి

**ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్ల పంపిణీ,**
**రక్తదాన శిబిరం, అన్నదానం విష్ణు మరణం తీరని లోటు**

**జిన్నారం/పటాన్ చెరు ఆగస్టు 14 (నినాదం) :** పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ప్రథమ కుమారుడు స్వర్గీయ గూడెం విష్ణువర్ధన్ రెడ్డి జయంతి వేడుకలను పటాన్చెరులో జిఎంఆర్ యువసేన, జివిఆర్ ఫ్రెండ్స్ ఘనంగా నిర్వ హించారు. పటాన్ చెరు పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో జివిఆర్ ఫ్రెండ్స్ రక్తదానం నిర్వహించారు. అనంతరం రోగులకు పండ్లు పంపిణీ చేశారు. పట్టణంలోని ఫ్రీడమ్ పార్క్ ఎదు రుగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లా డుతూ.. చిన్న వయసులోనే తండ్రికి తగ్గ తనయుడుగా పటాన్చెరు నియోజకవర్గ రాజకీయాల్లో, సేవా కార్యక్రమాలలో తనదైన ముద్ర వేసుకున్న గొప్ప స్ఫూర్తి ప్రదాత విష్ణు అని కొనియాడారు. పటాన్ చెరు పట్టణంతోపాటు పెద్ద కంజర్ల శిరీష ఫౌండేషన్, శాంతినగర్ కాలనీ, ఆల్విన్ కాలనీ లలో అన్నదాన కార్యక్రమాలు నిర్వహిం



చారు. ఈ కార్యక్రమాలలో పటాన్ చెరు డిఎస్పి ప్రభాకర్, సిఐ వినాయక్ రెడ్డి, గుమ్మడిదల మాజీ జెడ్పిటిసి కుమార్ గౌడ్, సీనియర్ నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి, గూడెం విక్రం రెడ్డి,



గూడెం కుటుంబ సభ్యులు, పరమేష్ యాదవ్, భారీ సంఖ్యలో అభిమానులు పాల్గొన్నారు.

## మహిళలపై అసత్యాల ప్రచారాలు
# చేస్తున్న వారిపై ఫిర్యాదు




**అల్వాల్, ఆగస్టు 14 (నినాదం న్యూస్) :** బీజేపీ మహిళా కార్యకర్తలపై అసత్య ప్రచారాలు చేస్తూ.. వాట్సాప్ గ్రూపుల్లో వేయడం దారుణమని, మీ మీద, మీ కుటుంబ మహిళల మీద అసత్య ప్రచారాలు చేస్తే ఊరుకుంటారా అని, శిఖండి వేషాలు వేయకుండా ఆధారాలతో నిరూపించండని కార్పొరేటర్ శ్రావణ్ కుమార్, బీజేపీ మహిళా నాయకురాళ్లు, బాధిత మహిళా కార్యకర్తలతో కలిసి మీడియా వేదికగా కోరారు. బుధవారం అల్వాల్ పోలీస్ స్టేషన్ లో అసత్య ప్రచారాలు చేసిన వారిపై అల్వాల్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిజెపి మహిళా కార్యకర్తలపై తప్పుడు ప్రచారాలు చేస్తూ.. వాట్సాప్ గ్రూప్ లలో వేస్తున్న కాంగ్రెస్ పార్టీకి చెందిన కొందరు మహిళలు, కార్యకర్తల పై అల్వాల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశామని తెలిపారు. మీ వద్ద ఆధారాలు ఉంటే ముఖాముఖిగా తేల్చుకుందాం రండి అని సవాల్ విసిరారు. శిఖండి వేషాలు వేయకుండా బీజేపీ మహిళా నాయకురాళ్ళపై అసత్యపు ప్రచారాలను ఖండించారు. రాజకీయంగా పోరాడడం చేత కాకపోతే ఊరుకోండి కానీ, మీరు కూడా ఆడవాళ్లే మీరు పార్టీలో అలాగే వ్యవహరిస్తున్నారా.. ? అని ప్రశ్నించారు. మీరు మహిళలు అయి మరో మహిళ మీద అసత్య ప్రచారాలు చేయడం మానుకోండి అని, ప్రజాస్వామ్యంలో గెలవచాత కాకపోతే మూలాన కూర్చుండి అని ఎద్దేవా చేశారు. ఇట్లాంటి చెత్త వ్యతిరేక చర్యలకు పాల్పడే వారిపై మహిళా కమిషన్ లో, పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగిందని వెల్లడించారు. ఇలాంటి శిఖండి వేషాలు, దిగజారుడు వేషాలు మాను కోకపోతే తగిన రైతుల బుద్ధి చెబుతామని హెచ్చరించారు. ఈ కార్య క్రమంలో మల్కాజ్గిరి కార్పొరేటర్ శ్రావణ్, బక్క నాగరాజు, జుజ్జుగౌరీ, సుదర్శని, అజయ్ సాయి, మల్లికార్జున్ గౌడ్, ప్రదీప్, నియోజకవర్గ బిజెపి నాయకులు, మహిళా నాయకురాళ్లు పాల్గొన్నారు.

## జెండాతో మహిళ పరుగు
## గుండు పిన్నుపై అద్భుత సృష్టి

**సూక్ష్మ కళా కారుడి కళా ప్రతిభ**

**జగిత్యాల ప్రతినిధి, ఆగస్టు 14( నినాదం) :** జగిత్యాల పట్టణానికి చెందిన సూక్ష్మ కళా కారుడు అర్థంకి దయాకర్ మరో అద్భుతాన్ని సృష్టించాడు. స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని గుండు పిన్నుపై జాతీయ జెండాతో ఓ మహిళ పరుగులు పెడుతున్న విగ్రహాన్ని తయారు చేశారు. ప్రతి ప్రత్యేక దినోత్సవాన్ని పురస్కరించుకొని ఓ అద్భుత కళను ఆవిష్కరణ చేసే అలవాటు లో భాగంగా జాతీయ జెండా తో మహిళ పరుగులు పెడుతున్న విగ్రహాన్ని 10 గంటల సమయాన్ని వెచ్చించి మైనం, పెన్సిల్ రంగులతో తయారు చేశాడు. దయాకర్ కళా సృష్టి కి పలువురు అభినందనలు తెలిపారు.



## గండి మైసమ్మ చౌరస్తాలో ఘనంగా
# హర్ ఘర్ తిరంగ్ జెండా కార్యక్రమం

**కుత్బుల్లాపూర్, ఆగస్టు 14 (నినాదం) :** 78వ స్వతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా భారత ప్రధాని నరేంద్ర మోడీ పిలుపుమేరకు దుండిగల్ మున్సిపాలిటీ బీజేపీ ఆధ్వర్యంలో ఘనంగా హర్ ఘర్ తిరంగ్ జెండా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా దుండిగల్ మున్సిపల్ భాజపా అధ్యక్షులు పీసరి కృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రతి భారతీయుని గుండెల్లో దేశభక్తి నిండి ఉండాలన్నారు. ముఖ్యంగా యువత మత్తుకు, మాదక ద్రవ్యాలకు దూరంగా ఉంటూ అణువణువూ దేశ భక్తి నింపుకోవాలని సూచించారు. దేశం లో ఎప్పుడు ఎలాంటి విపత్తు సంభవించినా నేను సైతం దేశం కోసం అనే నినాదంతో ముందుకు రావాలని కోరుతూ సరిహద్దులో సైనికులు, గ్రామాల్లో రైతులు దేశం కోసం తన ప్రాణాలు సైతం లెక్క చేయకుండా కంటికి రెప్పలా దేశాన్ని కాపాడుతున్న వారిని స్ఫూర్తిగా తీసుకొని భారతజాతి ఐక్యత చాటాలని కోరుతూ భారీ ర్యాలీ నిర్వహించారు. హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా తిరంగా ర్యాలీ దుండిగల్ మున్సిపాలిటీ గండిమైసమ్మ చౌరస్తా లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి డి విగ్నేశ్వర్ చారి, జిల్లా ఉపాధ్యక్షురాలు బౌరంపేట్ మాజీ సర్పంచ్ కొమ్ము మంగమ్మ, రాష్ట్ర ఎస్టీ మోర్చా ఉపాధ్యక్షులు డి శ్యామ్ రావ్, జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు గోనె మల్లారెడ్డి, ఉపాధ్యక్షులు నల్ల రామచంద్రరెడ్డి,జిల్లా కౌన్సిల్ మెంబెర్ ఏ మల్లేష్ యాదవ్, మున్సిపల్



ప్రధాన కార్యదర్శులు తురాయి భాను గౌడ్, దమ్మగారి సీతారాంరెడ్డి, కార్యదర్శి ఎస్ లత,సీనియర్ బీజేపీ నాయకులు డి ప్రభాకర్ రెడ్డి, ఏ శ్రీనివాస్ యాదవ్,వై జంగారెడ్డి,జి మోహన్ రెడ్డి,శ్రీనివాస్, యువ మోర్చ నాయకులు ఆకుల విజయ్, ఆకుల యశ్వంత్,నవీన్, చిన్న ముదిరాజ్, పోలింగ్ బూత్ అధ్యక్షులు అందె అశోక్,పి మాధవరెడ్డి, గుడ్ల జగదీశ్ బీజేపీ నాయకులు, కార్యకర్తలు, స్థానికులు పాల్గొన్నారు.

## రాష్ట్రపతి అవార్డుకు ఎంపికైన
## లీడింగ్ ఫైర్ మాన్ గోపాల్ రెడ్డి



**జమ్మికుంట, ఆగస్టు 14 (నినాదం) :** జమ్మికుంట అగ్నిమాపక కేంద్రంలో పనిచేస్తున్న లీడింగ్ ఫైర్ మాన్ బి రెడ్డి గోపాల్ రెడ్డి రాష్ట్రపతి మెడల్ అవార్డుకు ఎంపికయ్యారు. ఆగస్టు 15 స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఇచ్చే ప్రశంసా పత్రం కు ఎంపిక కావడం జరిగింది. 33 సంవత్సరాలుగా అగ్నిమాపక కేంద్రంలో ఉత్తమ సేవలు అందించడంతో గతంలో తెలంగాణ ప్రభుత్వం ఉత్తమ సేవా పథకాన్ని సైతం అందజేయడం జరిగింది. వివిధ రకాల ప్రమాదాలు జరిగినప్పుడు రెస్క్యూ ఆపరేషన్లు నిర్వహించి ప్రాణ నష్టం ఆస్తి నష్టం జరగకుండా కాపాడడంతో రాష్ట్రపతి అవార్డుకు ఎంపిక చేశారు. అక్టోబర్ మాసంలో రిటైర్ కానున్నట్లు తోటి సిబ్బంది పేర్కొన్నారు. రాష్ట్రపతి అవార్డుకు ఎంపిక కావడం పట్ల జిల్లా అధికారి శ్రీనివాస్ రెడ్డి తోపాటు సిబ్బంది అభినందించారు.

## రాంపల్లి చౌరస్తా వద్ద
## నల్ల బ్యాడ్జీలు ధరించి మౌన ప్రదర్శన



**కీసర, ఆగస్టు14 (నినాదం) :** హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా నాగారం మున్సిపాలిటీలో మేడ్చల్ రూరల్ జిల్లా అధ్యక్షుడు బుద్ది శ్రీనివాస్ ఆధ్వర్యంలో విభజన గాయం స్మృతి దినం సందర్భంగా నల్ల బ్యాడ్జీలు ధరించి మౌన ప్రదర్శన నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నాగారం మున్సిపల్ మాజీ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి మాట్లాడుతూ మన భారతీయులకు దేశ విభజన అనేది అత్యంత బాధాకరమైన సంఘటన. అప్పటి కాంగ్రెస్ పార్టీ అనాలోచిత నిర్ణయాల కారణంగా, మన అఖండ భారతదేశంలోని ఒక భాగం విడిపోయి పాకిస్తాన్‌గా మారింది. మన భూభాగాన్ని కోల్పోవడం ప్రతి ఒక్క భారత పౌరుడికి గాయంలాంటిది. ఈ రోజు, ఆ దురదినాన్ని స్మృతి దినంగా గుర్తు చేసుకుంటూ, దేశ సమగ్రత కోసం మనం ఎల్లప్పుడూ కట్టుబడి ఉండాలి. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దృఢసంకల్పం వల్ల నేడు భారత్ అన్ని రంగాలలో శక్తివంతమైన దేశంగా ఎదుగుతోంది. ముఖ్యంగా సైనిక రక్షణలో విపరీతమైన ఆయుధ సంపత్తి సమకూర్చి, శత్రుదేశాలకు ధీటుగా సమాధానం ఇస్తోంది. ప్రపంచ దేశాల ముందు భారత్ తలెత్తుకుని గర్వంగా నిలబడేలా చేసిన మోదీకి ప్రతి ఒక్క భారతీయుడు మద్దతుగా నిలవాలి." అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ అసెంబ్లీ కంటెస్టెంట్ ఎమ్మెల్యే ఏనుగు సుదర్శన్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొమ్మిడి శోభా రెడ్డి , మాజీ కౌన్సిలర్లు బుధవరం లక్ష్మి , బిజ్జా శ్రీనివాస్ గౌడ్ , గొంగల్ల మహేష్ , జిల్లా హర్ గర్ తిరంగా కన్వీనర్ గాలి సంపత్ యాదవ్ , నాగారం మున్సిపల్ అధ్యక్షులు కొండబోయిన నాగరాజు యాదవ్, జిల్లా నాయకులు, వివిధ కార్పొరేషన్, మున్సిపాలిటీల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## 36 బాంబే స్కీమ్ ఇళ్లకు తక్షణం
## ఆల్ట్ ఏర్పాటు చేయాలి : సీపీఎం డిమాండ్



**మహేశ్వరం, ఆగస్టు14 (నినాదం) :** చంద్రాయన్న గుట్ట నియోజకవర్గం బండ్లగూడ మండలం జంగంమెట్ డివిజన్‌లోని రవీందర్ నాయక్ నగర్ కాలనీలో 36 బాంబే స్కీమ్ ఇళ్లు కూలి పోవడానికి ప్రమాదకర స్థితిలో ఉండటంతో, అక్కడి కుటుంబాలకు తక్షణమే ప్రత్యామ్నాయ వసతి కల్పించాలని సిపిఎం పార్టీ జంగంమెట్ డివిజన్ కార్యదర్శి ఏ.కృష్ణా నాయక్ ప్రభుత్వాన్ని కోరారు. ఈ నేపథ్యంలో, ఆయన రెవెన్యూ అధికారికి వినతిపత్రం అందజేశారు. అనంతరం మా ట్లాడుతూ, "వర్షాకాలం కారణంగా ఇళ్లు మరింత దెబ్బతిన్నాయి. ఎప్పుడైనా కూలిపోవచ్చనే భయ ం ప్రజల్లో ఉంది. ప్రభుత్వం ఇప్పటికీ స్పష్టమైన నిర్ణయం తీసుకోకపోవడం విచారకరం" అని ఆవే దన వ్యక్త ం చేశారు. ఇళ్ల పునర్నిర్మాణం చేస్తారా, లేక సమీపంలోని డబుల్ బెడ్‌రూమ్ హౌసింగ్‌లో వసతి కల్పిస్తారా అన్న విషయంపై అధికారులు ఇప్పటి వరకు సమాధానం ఇవ్వలేదని ఆయన విమర్శిం చారు. "ప్రాణ నష్టం జరగక ముందే, 36 కుటుంబాలకు సురక్షితమైన ఆల్ట్ ఏర్పాటు చేయడం ప్రభుత్వ అత్యవసర కర్తవ్యము" అని కృష్ణా నాయక్ హితవు పలికారు. ఇప్పటికే రెవెన్యూ శాఖ సోషల్ ఎకనామిక్ సర్వే పూర్తి చేసినప్పటికీ, చర్యలు ఆలస్యం అవుతున్నాయని తెలిపారు. ఈ సమ స్యపై ప్రజల తరఫున నిరంతరం పోరాడతామని, తక్షణ చర్య తీసుకోవాలని అధికారులకు హెచ్చ రిక జారీ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు శ్రీను, రాజేష్, జంగయ్య పాల్గొన్నారు.

## ఘనపురం పోలీస్ సర్కిల్
## నూతన కార్యాలయం ప్రారంభం

**ఎమ్మెల్యే గండ్రతో కలిసి ముఖ్య అతిథులుగా పాల్గొన్న కలెక్టర్, ఎస్పీ**



**భూపాలపల్లి, ఆగస్టు 14 (నినాదం):** ఇటీవల జిల్లాలోని ఘనపురం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన పోలీస్ సర్కిల్ నూతన కార్యాలయాన్ని గురువారం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ కిరణ్ ఖరే తో కలిసి ప్రారంభించారు. గతంలో చిట్యాల సర్కిల్ లో ఘనపురం, రేగొండ ఉండేది. నూతంగా కొత్తపల్లి గోరి పోలీసు స్టేషన్ ఏర్పాటుతో ఘనపురం, రేగొండ, కొత్తపల్లి గోరిని నూతన పోలీసు సర్కిల్ గా ఏర్పాటు చేయడం జరిగింది. ఈ మేరకు సర్కిల్ ఇన్స్‌స్పెక్టర్‌గా కరుణాకర్ రావును జిల్లా ఎస్పీ నియమించారు. పోలీస్ స్టేషన్ పై అంతస్తులో నూతన సర్కిల్ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఎమ్మెల్యే, కలెక్టర్, ఎస్పీ పూజలు చేసి, కార్యాలయాన్ని ప్రారంభించి, సిఐ కరుణాకర్ రావును అభినందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఎమ్మెల్యే ఎస్పీ మాట్లాడుతూ ఘనపురం జిల్లా కేంద్రానికి దీటుగా అభివృద్ధి చెందుతున్నదని, ప్రజలకు ఇబ్బందులు తలెత్తకూడదని, పరిపాలన సౌలభ్యం, శాంతి భద్రతల పరిరక్షణ కోసం నూతన సర్కిల్ ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. అదనపు ఎస్పి నరేష్ కుమా ర్ భూపాలపల్లి డిఎస్పి సంపత్ రావు, చిట్యాల సిఐ మల్లేష్, ఎస్సై అశోక్, గణపురం ఎమ్మార్వో, ఎంపీడీవో ఘనపురం మండల రాజకీయ నాయకులు, ప్రజలు, పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పాత్రికేయులు ప్రజల పక్షమే పనిచేయాలి

**పనిచేసే ప్రతి జర్నలిస్టుకు పక్కా ఇల్లు నిర్మాణం**
**పాత్రికేయ భవన ప్రారంభ**
**కార్యక్రమంలో వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి**

**వనపర్తి ప్రతినిధి, ఆగస్టు 14 (నినాదం) :** పాత్రికేయులు (జర్నలిస్టులు) ఎప్పటికీ ప్రజల పక్షమే ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికై వారదులుగా వ్యవహ రించాలని, వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. గురువారం ఖిల్లా ఘణపురం మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన పాత్రికేయుల భవనాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జర్నలిస్టులు పార్టీలకతీతంగా పనిచేయాలన్నారు. నిజా నిజాలు నిర్ధారించుకొని రాసే వార్తలకు ఎప్పటికీ ప్రజాధరణం ఉంటుందని, మొక్కుబడి వార్తలు, వ్యక్తిగత విమర్శలతో కూడిన వార్తలు, నిరాధార వార్తలు మనుషుల మధ్య వ్యత్యాసాన్ని పెంచుతాయే తప్ప దేనికి ఉపయో గపడవని, అలాంటి వార్తలు రాసేవాళ్లను సైతం ప్రోత్సహించరాదని ఎమ్మెల్యే సూచించారు.జర్నలిస్టులకు ఉన్న సమస్యలు తనకు తెలుసని వనపర్తి నియోజకవర్గ పరిధిలోని ప్రతి







జర్నలిస్టుకు భేదాభిప్రాయాలు లేకుండా ఇల్లు మంజూరు చేయ డం జరుగుతుందన్నారు. తాను సొంతంగా జర్నలిస్టు కుటుం బాలకు భీమా చేయిస్తానని చెప్పానని, అందుకు సంబంధించిన పనులు జరుగుతున్నాయని ఎమ్మెల్యే తెలిపారు. స్థానిక నాయకులు, జర్నలిస్టులు సమన్వ యంతో పనిచేయాలన్నారు. ఖిల్లా ఘణపురం మండల కేంద్రం లో నూతనంగా నిర్మించిన ప్రెస్ క్లబ్ భవన అభివృద్ధికి తాను ఎల్లవేళలా సహకరిస్తానని, రానున్న రోజుల్లో ఖిల్లా ఘణపురం ప్రెస్ క్లబ్ జిల్లాకే మోడల్ గా తీర్చిదిద్దుదామని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సింగిల్ విండో అధ్యక్షులు మురళీధర్ రెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ సాయి చరణ్ రెడ్డి, మండల అధ్యక్షులు విజయకు మార్, శ్యాంసుందర్, రవి నాయక్, ఆగారం ప్రకాష్, గంజాయి రమేష్, నవీన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు

# వరద ఉధృతిని పరిశీలించిన ఎమ్మెల్యే మేఘారెడ్డి





**వనపర్తి ప్రతినిధి, ఆగస్టు14 (నినాదం) :** ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా వాగులు వంకలు పొంగిపొర్లుతున్నాయి. ఈ క్రమంలో గురువారం వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి చిట్యాల వాగు, నల్లచెరువు అలుగు లను సందర్శించి పరిశీలించారు. బారి నుంచి అతి భారీ వర్షాలు కురుస్తున్నా యని, వనపర్తి రెడ్ జోన్ గా పరిగణించారన్నారు. ఈ క్రమంలో ప్రజలు అత్యవసర సమయాల్లోనే ప్రయాణాలు చేయాలని, మరో రెండు రోజులు అప్రపంతంగా ఉండాలని ఎమ్మెల్యే సూచించారు. అత్యవసర సమయాల్లో ఎలాంటి అవసరం ఉన్న తన నెంబర్ కు కాల్ చేయాలని 9494216666, అదేవిధంగా కలెక్టర్ కార్యాలయం లోనూ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని అక్కడ సంప్రదించ గలరని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పట్టణ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం
శుక్రవారం, తెలంగాణ
15 ఆగస్టు 2025

## ముందస్తు శ్రీ కృష్ణాష్టమి వేడుకలు



**గుండాల, ఆగస్టు 14(నినాదం):** మండల కేంద్రంలోని ఎంపీపీఎస్ పాఠశాలలో గురువారం ముందస్తుగా శ్రీకృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. చిన్నారులు శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణతో అలరించారు. వేషధారణలో ఉన్న చిన్నారులను చూసి వారి తల్లిదండ్రులు ఆనందంలో మునిగి తేలారు. పాఠశాల హెచ్ఎం మాట్లాడుతూ మాట్లాడుతూ ఆగస్టు 16న సెలవు కావడంతో ముందస్తుగా కృష్ణాష్టమి వేడుకలు నిర్వహించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రమేష్, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు రాజ్యలక్ష్మి, ప్రమీల, వెన్నెల, శరత్ బాబు, చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## 21న సీఎం రేవంత్ రెడ్డి చేతులు మీదుగా ఇందిరమ్మ ఇండ్లు ప్రారంభం

### ఏర్పాట్లు పరిశీలించిన ఐడీసీ చైర్మన్ మువ్వా, ఎమ్మెల్యే జారె, ఎస్పీ



**దమ్మపేట, ఆగస్టు 14(నినాదం):** చంద్రుగొండ మండలం బెండలపాడు గ్రామంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా నిర్మించిన ఇందిరమ్మ ఇళ్లను తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఈనెల 21న ప్రారంభించనున్నారు. ఈ క్రమంలో అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారె ఆదినారాయణ, రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వ విజయ్ బాబు, జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ జిల్లా స్థాయి ఉన్నతాధికారులతో కలిసి పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లను గురువారం పరిశీలించారు. ఈ క్రమంలో సభా ప్రాంగణంలో వసతులు, భద్రతా చర్యలు, ప్రజా సౌకర్యాలపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.

## పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న తుమ్మల



**దమ్మపేట, ఆగస్టు 14(నినాదం):** మండల పరిధిలోని మొద్దులగూడెం గ్రామానికి చెందిన మోరంపూడి గోపాల్ రావు మనవరాలి మొదటి పుట్టినరోజు వేడుకలు గురువారం గంగారం లోని ఓ ఫంక్షన్ హాలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో అయన వెంట మాజీ జడ్పీటిసి పైడి వెంకటేశ్వరరావు, కోయ్యల అచ్యుతరావు, దొడ్డా సత్యనారాయణ, దొడ్డా భాస్కరరావు బొచ్చు సత్యనారాయణ, నల్లగోర్ల సత్యనారాయణ, పసుమర్తి చంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

## ముందస్తుగా శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు



**మల్హర్ ఆగస్టు 14( నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హర్ మండల కేంద్రమైన తాడిచెర్ల గ్రామపంచాయతీ పరిధిలోని రామారావు పల్లి ఎస్సీ కాలనీ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ముందస్తు శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులు శ్రీకృష్ణుడు గోపికల వేషధారణలో చక్కగా అలంకరించుకొని రావడం జరిగింది ఈ కార్యక్రమం రామారావు పల్లి ఎల్ ఎఫ్ ఎల్ హెచ్ఎం బి. పద్మ, ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాంప్లెక్స్ హెడ్మాస్టర్ తిరుపతి రావడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్సీ కాలనీ ప్రధానోపాధ్యాయులు అరుణ్ కుమార్,ఆప్ చైర్మన్ బి. సరిత,ఉపాధ్యాయులు బి. కవిత ,సురేష్ , కవిత, తదితరులు, పాల్గొనడం జరిగింది.

## మై ఛోటా స్కూల్‌లో కృష్ణాష్టమి వేడుకలు



**నిజామాబాద్ ప్రతినిధి, ఆగస్టు 14 (నినాదం):** నిజామాబాద్ నగరంలో అర్ఆర్ చౌరస్తా మై ఛోట స్కూలులో ముందస్తు కృష్ణాష్టమి వేడుకలు గురువారం అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ గీత మాట్లాడుతూ విద్యార్థిని, విద్యార్థులకు మన సంస్కృతి సంప్రదాయాల గురించి తెలిసేలా చేయడం జరిగిందన్నారు.అందరూ విద్యార్థులు వేషధారణలో అబ్బుర పరిచారు. తల్లిదండ్రులు కూడా పాఠశాల యాజమాన్యానికి సహకరించారు. కార్యక్రమాల్లో ఉపాధ్యాయులు స్పందన,ప్రణీత పాల్గొన్నారు.

## రాష్ట్ర ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ ప్రకాష్‌రెడ్డిని ప్రమర్శించిన నాయకులు



**మల్హర్,ఆగస్టు 14 (నినాదం):** రాష్ట్ర ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్, భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అయిత ప్రకాష్ రెడ్డి తల్లి మృతి చెందగా బాధిత కుటుంబాన్ని గురువారం సురేష్ రెడ్డి, కర్రు నాగయ్య, లక్ష్మీరాజం,దాసరి భూమయ్య, కుండ పాపారావు. పరామర్శిం చారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా వల్లెంకుంటలో ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఆ కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## మృతదేహంతో కుటుంబీకులు బంధువులు ధర్నా

### మృతికి కారకులైన వారిని కఠినంగా శిక్షించాలి





**కోదాడ,ఆగస్టు 14(నినాదం):** మునగాల మండల కేంద్రానికి చెందిన సిరికొండ రాజేష్ ( 40) గడ్డి మందు తాగి మృతి చెందడంతో మృతికి కారకులైన వారిని శిక్షించాలని మృతదేహంతో ఫ్లైఓవర్ బ్రిడ్జి వద్ద కుటుంబ సభ్యులు బంధువులు ధర్నా నిర్వహించారు. వారు మాట్లాడుతూ...ఇటీవల కాలంలో స్టార్టర్లు మోటర్లు దొంగతనం చేశారని ఆరోపణతో గ్రామానికి చెందిన ఓ పెద్దమనిషి ఫిర్యాదు చేసి రాజేష్ పై కక్ష సాధింపుగా పోలీసులతో విచారణ చేపట్టడంతో మనస్థాపానికి గురై మృతి చెందినట్లు బంధువుల ఆరోపించారు. మృతుడు తన మృతికి కారకులమైన వారిపై తన సెల్ ఫోన్ తో వీడియో చిత్రీకరించి సోషల్ మీడియాలో వైరల్ చేయడం జరిగింది. గత కొంతకాలంగా కౌలు భూములు వ్యవసాయం కొనసాగిస్తూ జీవనం గడుపుతున్న రాజేషకు దొంగతనం ఆరోపణపై బలంగా విచారణ కొనసాగించడంతో మనస్తాపానికి గురైనట్లు వీడియోలో తెలిపారు. కుటుంబానికి న్యాయం చేసి మృతికి కారకులైన వ్యక్తులపై శిక్షించాలని మృతదేహంతో ధర్నాకు దిగారు. సంఘటన స్థలానికి సీఐ రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు చేరుకొని వారికి సర్ది చెప్పడం జరిగింది. అనంతరం మృతదేహాన్ని గ్రామపెద్ద ఇంటిముందు వేసి ధర్నా నిర్వహించారు. అనంతరం పోలీసులు కుటుంబ సభ్యులకు బంధువులకు సర్ది చెప్పడంతో ధర్నాని విరమించుకున్నారు.

**ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదు**

కేసుకు సంబంధించిన వివరాలను మునగాల ఎస్సై ప్రవీణ్ కుమార్ గురువారం వెల్లడించారు. మునగాల గ్రామానికి చెందిన దేవరం వెంకటరెడ్డిఏలిఫ్ట్ వెంకటరెడ్డి ఇదే గ్రామానికి చెందిన సిరికొండ రాజేష్ ఎలక్ట్రిక్ స్టార్టర్లు మోటార్లు దొంగతనం చేశాడని తప్పుడు దొంగతనం ఆరోపణలు చేయడంతో మృతుడు మానసికంగా కృంగిపోయాడు, ఇంత వ్యవసాయం చేస్తూ అలాంటి పని ఎందుకు చేస్తానని బాధపడ్డాడు. ఈనెల 13వ తారీఖున బరకత్ గూడెం గ్రామానికి చెందిన బొంతు విజయ్ కుమార్ పెద్దబ్బాయి అనేవారు మృతుడుపై మునగాల పోలీస్ స్టేషన్ నందు దొంగతనం ఆరోపణలు ఫిర్యాదు చేయగా ఇట్టి విషయం తెలుసుకున్న మృతుడు అవమానకరంగా భావించి తాను బ్రతకడం దండగ అని తన పొలం దగ్గరకు వెళ్లి తన చావుకి దేవరం వెంకటరెడ్డి కారణం అని ఒక సెల్ఫీ వీడియో తీసుకొని తదుపరి గడ్డి మందు ఎక్కువ మోతాదులో తాగాడు. భార్య సునీతకు బావమరిది సైదులకు ఫోన్ చేసి మందు తాగిన విషయం చెప్పడంతోహుటాహుటిన వారు సంఘటన వద్దకు వెళ్లి మృతుడిని ఓ ప్రైవేటు వెహికల్‌లో కోదాడలోని ప్రైవేట్ హాస్పిటలకు మెరుగైన చికిత్సకు తదనంతరం ఖమ్మంలోని ప్రైవేట్ హాస్పటల్ తరలించారు. చికిత్స పొందుతూ బుధవారం అర్ధరాత్రి సమయంలో మృతి చెందినట్లుగా తెలిపారు.. మృతుడి భార్య సిరికొండ సునీత ఫిర్యాదు మేరకు మునగాల సిఐ రామకృష్ణారెడ్డి పర్య వేక్షణలో మునగాల ఎస్సై ప్రవీణ్ కుమార్ కేసు నమోదు చేసినట్లుగా తెలిపారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహమును బంధువులకు అప్పగించి గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తుగా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు బందోబస్తు నిర్వహించి అంతక్రియలను సజావుగా జరిగేలా కృషి చేసామని తెలిపారు.

## పలు వివాహా వేడుకలకు హాజరైన మాజీ మంత్రి





**వనపర్తి ప్రతినిధి, ఆగస్టు 14 (నినాదం)** వనపర్తి మండలం పెద్దగుడెం గ్రామానికి చెందిన కోమటి చేవ రాజు కుమార్తె సుప్రియ వివాహానికి మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి గురువారం హాజరై నూతన వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు.వనపర్తి పట్టణంలోని బిజినగట్టు తండాకు చెందిన జర్పుల చంద్రు నాయక్, వెంకటమ్మ ల కుమారుడు గణేష్, లలిత ల వివాహానికి నిరంజన్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. మాజీ మంత్రి వెంట బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కే. మాణిక్యం, నరసింహ, డేగ మహేశ్వర్ రెడ్డి, చిట్యాల రాము, గ్రామ సర్పంచ్ కొండన్న, లక్ష్మి కాంత్ రెడ్డి, రవి కిరణ్, షాకీర్, హుస్సేన్, బాలకృష్ణ, బాబు నాయక్, గ్రామ యువకులు పాల్గొన్నారు

## దొడ్డికొమరయ్యనగర్ కాలనీవాసులకు ఇళ్ళు మంజూరు చేయాలి

### సిపిఎం నగర కార్యదర్శి సుజాత



**నిజామాబాద్ ప్రతినిధి, ఆగస్టు 14 (నినాదం) :** నగరంలోని దొడ్డుకొమురయ్యనగర్ కాలనీవాసులకు ఇళ్ళ పట్టాలతో పాటు ప్రభుత్వం మంజూరు చేసే ఇందిరమ్మ ఇళ్ళు లోన్లు మంజూరు చేసి ఇళ్ళు నిర్మించి ఇవ్వాలని సీపీఎం నగర కార్యదర్శి బేజుగం సుజాత డిమాండ్ చేశారు. దొడ్డుకొమురయ్యనగర్ వాసులు ఇందిరమ్మ ఇండ్లకు దరఖాస్తు చేసుకోగా అధికారులు వచ్చి ఒక ఇంటికి ముగ్గు పోసారని, ఆ తర్వాత ఇది ఫారెస్ట్ ఏరియా అనీ చెప్పి ఫారెస్ట్ ఆఫీసర్స్ ని పిలిచి అక్కడ ఉన్న ప్రజల్ని భయభ్రాంతులకు గురిచేసి వెళ్లడం జరిగిందని తెలిపారు. విషయం తెలుసుకున్న సీపీఎం నాయకులు దొడ్డుకొముంయ్య కాలనీని సందర్శించారు. ఈ సందర్భంగా సీపీఎం నగర కార్యదర్శి సుజాత మాట్లాడుతూ కనీస హక్కులను కూడా ఈ ప్రభుత్వాలు ప్రజల్ని పొందనివ్వట్లేదని ఆవేదనవ్యక్తం చేశారు. గతంలో సిపిఎం ఆధ్వర్యంలోనే దొడ్డి కొమురయ్య నగర్ కాలనీ ఏర్పాటు పోరాటాలు చేసి ప్రజల కోసం పోలీసుల లాటి దెబ్బలు తిని జైలుకుపోయి దాదాపు పది సంవత్సరాల పాటు కోర్టు చుట్టూ తిరిగిన చరిత్ర సిపిఎం నాయకులకే ఉందన్నారు. దాదాపు 2000 గుడిసెలు వేయిస్తే అప్పుడున్న ప్రభుత్వం ఇదంతా ఫారెస్ట్ ఏరియా అని వారే సర్వే చేయిం చి కుదించి ఒక 500 కుటుంబాలకు మాత్రమే గుడిసెలు వేసుకునే అవకాశం కల్పించారు. గత 20 సంవత్సరాలుగా ఎండకు వానకు ఇక్కడే అని నివసిస్తున్న వారినీ ఇప్పుడు వచ్చే ఫారెస్ట్ ఏరియా అని ప్రజల్ని భయభ్రాం తులకు గురి చేయడం కరెక్ట్ కాదన్నారు. ఈ ప్రాంతం వారి ఓటుతో కౌన్సిలర్లుగా గెలిచిన వాళ్ళు ఉన్నారని, నగర మేయర్ గా గెలిచిన వాళ్ళు ఉన్నారన్నారు. కానీ కనీస సౌకర్యాలు మాత్రం కల్పించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే కాలనీవాసులకు ఇళ్ళ పట్టాలు ఇచ్చి ఇళ్ళు నిర్మించి ఇవ్వాలన్నారు. నిరుపేదల జోలికి వస్తే ఈ ప్రభుత్వాలకు కచ్చితంగా బుద్ధి చెప్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో దొడ్డి కొమురయ్య నగర్ శాఖ సభ్యులు యశోద, మంగళ్ బాయ్, లక్ష్మీబాయి, రజియా, జయశ్రీ, రమాబాయి గోదావరి పాల్గొన్నారు.

## ప్రజా పోరాటాల్లో సిపిఐకి వందేళ్ళ చరిత్ర

### సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు శ్రీరామ్



**వనపర్తి ప్రతినిధి, ఆగస్టు 14 (నినాదం)** ప్రజా పోరాటాల్లో సిపిఐ కి వందేళ్ళ చరిత్ర ఉందని, మరే రాజకీయ పార్టీకి ఇంత ఘన చరిత్ర లేదని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కే.శ్రీరామ్ అన్నారు. గురువారం వనపర్తి జిల్లా కేంద్రంలోని సిపిఐ కార్యాలయంలో సిపిఐ నాలుగవ రాష్ట్ర మహాసభల గోడ పత్రికలను విడుదల చేసి మాట్లాడారు. ఉత్తరప్రదేశ్ కాన్పూర్ లో 1925 డిసెంబర్ 26న సిపిఐ ఆవిర్భవించి స్వాతంత్ర్యం కోసం అలుపెరుగని పోరాటం చేసిందన్నారు. సంపూర్ణ స్వాతంత్ర్యం కావాలని పిలుపు ఇచ్చిన తొలి పార్టీ సిపిఐ మాత్రమే అన్నారు. రాష్ట్రంలో సిపిఐ నిర్వహించిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం ప్రపంచ చరిత్రలోనే సువర్ణ అక్షరాలతో లిఖించ దగిందన్నారు. నిజాం పీడల నుంచి ప్రజలను విముక్తి చేసి పది లక్షల ఎకరాల భూమిని పేదలకు పంచిందని, కార్మికులు, కర్షకులు, బడుగు బలహీన వర్గాల ప్రజల గొంతుకగా చట్టసభల్లో, బయట పోరాటాలు నడిపిందన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం సిపిఐ సాగించిన పోరాటం చిరస్థాయిగా నిలుస్తుందన్నారు. అంతటి చరిత్ర గల సిపిఐ నాలుగవ రాష్ట్ర మహాసభలు మల్కాజిగిరి జిల్లా కుత్బుల్లాపూర్ మండలం గాజుల రామారంలో ఈనెల 19 నుంచి 22 వరకు జరుగుతుందని చెప్పారు. జిల్లా నలుమూలల నుంచి పార్టీ శ్రేణులు, అభిమానులు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నేత కళావతమ్మ, సిపిఐ వనపర్తి పట్టణ కార్యదర్శి జె.రమేష్, సహాయ కార్యదర్శి గోపాలకృష్ణ,చిన్న కురుమన్న, జయమ్మ, శిరీష, రాంబాబు, మహేష్, వంశి, విష్ణు, జ్యోతి, మైబుసు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు

## ఎన్టీఆర్ సినిమా విడుదల సందర్భంగా అన్నదానం



**వనపర్తి ప్రతినిధి, ఆగస్టు 14 (నినాదం)** వనపర్తి జిల్లా కేంద్రంలోని శ్రీరామ థియేటర్ లో వార్-2 సినిమా విడుదల సందర్భంగా గురువారం వనపర్తి ఎన్టీఆర్ ఫ్యాన్స్ అసోసియేషన్, ఎన్టీఆర్ సేవా సమితి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. వార్-2 సినిమా విడుదల సందర్భంగా నందమూరి అభిమానులు, ప్రేక్షకులు బాణాసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. శ్రీరామ థియేటర్ ముందు జూనియర్ ఎన్టీఆర్ వార్-2 సినిమా చూసేందుకు వచ్చిన అభిమానులు 2000 మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. మొదటి బెనిఫిట్ షో నుండి రాత్రి వరకు థియేటర్ వద్ద అభిమానుల కోలాహలం, ఆనందోత్సవం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ ఫ్యాన్స్ అసోసియేషన్, ఎన్టీఆర్ సేవాసమితి అభిమానులు పాల్గొన్నారు.

## శ్రీధర్ బాబుకు మైనారిటీ చైర్మన్ మొహమ్మద్ తాజోద్దీన్ శుభాకాంక్షలు



**కరీంనగర్, ఆగస్టు 14(నినాదం):** ఇండియాస్ 100 మోస్ట్ ఇన్ ఫ్లూయెన్షియల్ పీపుల్ ఇన్ ఐఏ జాబితాలో మంత్రి శ్రీదర్ బాబు కి అరుదైన గౌరవం దక్కడం పట్ల మైనారిటీ చైర్మన్ మొహమ్మద్ తాజోద్దీన్ చైర్మన్ హర్షం వ్యక్తం చేశారు. అనలిటిక్స్ ఇండియా మ్యాగజైన్ ప్రకటించిన జాబితాలో శ్రీధర్ బాబు పేరు ఏడవ స్థానంలో ఉందని భారత్ ను ఐఏ రంగంలో అగ్రగామిగా తీర్చి దిద్దేందుకు కృషి చేస్తున్న వారికి ఇందులో చోటు కల్పించారని తాజోద్దీన్ పేర్కొన్నారు. మంత్రి శ్రీధర్ బాబు కు శుభాకాంక్షలు తెలిపారు.

# జనంలో ప్రణవ్

### కాంగ్రెస్ యువనేతగా ప్రజల ఆదరణ

### నియోజకవర్గ ఇన్‌చార్జిగా కేడర్‌తో సత్సంబంధాలు

### జనం శ్రేయస్సే ధ్యేయంగా ప్రజాసేవలో ముందుకు

### నేడు యువ నేత వొడితల ప్రణవ్ జన్మదినం



**జమ్మికుంట,ఆగస్టు14 (నినాదం):** కాంగ్రెస్ యువనేత, హుజూరాబాద్ నియోజకవర్గ హస్తం పార్టీ ఇన్‌చార్జి వొడితల ప్రణవ్ ప్రజల్లో ఉంటున్నారు. నిత్యం నియోజకవర్గ అభివృద్ధికి పరితపిస్తూ.. కాంగ్రెస్ శ్రేణులను పార్టీ ఆదేశాల మేరకు సమాయ త్త పరుస్తూ.. హుజూరాబాద్ సెగ్మెంట్ వ్యాప్తంగా బలంగా మూడు రం గుల జెండా ఎగిరేలా ముందుకు సాగుతున్నారు. వన్నెతగ్గని వారసత్వం నుంచి వచ్చిన ప్రణవ్.. అనతికాలంలోనే ప్రజాదరణ పొందుతూ.. ముందుకు సాగుతున్నారు. కాంగ్రెస్ కేడర్, లీడర్లకు అందుబాటులో ఉంటూ..ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ.. ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ..జననేతగా ప్రజల మెప్పు పొందుతున్నారు. ఎండాకాలంలో నియోజకవర్గ పరిధిలో పలు గ్రామాల్లో ప్రజలకు తాగునీటికి ఎలాంటి ఇబ్బందులు రాకుండా సొంత ఖర్చుతో బోర్లు వేయించి..తన మంచి మనసును చాటుకున్నారు. అపర భగీరథుడుగా పేరు గాంచి ప్రజలకు అన్నివేళలా అందుబాటులో ఉంటూ కాంగ్రెస్‌వాదిగా మున్ముందుకు సాగుతున్నారు. నేడు వొడితల ప్రణవ్ పుట్టినరోజు సందర్భంగా నియోజకవర్గ వ్యాప్తంగా కాంగ్రెస్ నేతలు,కార్యకర్తలు ఘనంగా వేడుకలు నిర్వహించనున్నారు. హుజూరాబాద్ నియోజకవర్గ పరిధిలోని గ్రామాలు, మున్సిపాలిటీలో అధికార పార్టీ లీడర్లు, కార్యకర్తలు తమ నేత, పార్టీ నియో జకవర్గ ఇన్‌చార్జి బర్త్‌డే సందర్భంగా దేవాలయాల్లో అన్నదానాలు, ప్రత్యేక పూజలు, సేవా కార్యక్రమాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసుకున్నారు. భవిష్యత్తులో తప్పకుండా యువనేత ప్రణవ్ .. హుజూరాబాద్ ప్రజల తరఫున నాయకుడిగా గెలుపొంది.. చట్టసభలకు వెళ్లి ప్రజల తరఫున ప్రశ్నించే గొంతుకగా నిలిచి.. అభివృద్ధిని పరుగులు పెట్టిస్తారని పలువురు కాంగ్రెస్ కార్యకర్తలు, ప్రణవ్ అనుచరులు ధీమా వ్యక్తం చేస్తున్నారు.

## బిజెపి ద్వంద్వ వైఖరిని ప్రజల్లోకి తీసుకెళ్తాం..

### కరీంనగంలో బిజెపి ఈసి ఓట్ చోరీపై నిరసన ప్రదర్శన.

### పాల్గొన్న హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ ప్రణవ్



**జమ్మికుంట, ఆగస్టు 14 (నినాదం):** బీజేపీ పార్టీ దేశంలో అరాచకాలు సృష్టిస్తూ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తుందని, కాంగ్రెస్ పార్టీ అగ్రనాయకుడు రాహుల్ గాంధీ బీజేపీ చేసిన ఓట్లు దొంగతనాన్నీ కళ్ళకు కట్టినట్లు రుజువు చేశారని హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ అన్నారు.గురువారం రోజున సాయంత్రం కరీంనగర్ పట్టణంలోని ఇందిరా చౌక్ వద్ద కరీంనగర్ డీసీసి అధ్యక్షుడు మానకొండూరు శాసనసభ్యుడు కవ్వంపల్లి సత్యనారాయణ ఆధ్వర్యంలో జిల్లా నాయకత్వంలో కొవ్వతుల ర్యాలీని నిర్వహించారు.బీజేపీ పార్టీ ఓట్ల దొంగతనాన్నీ ఎలా చేస్తుందో ప్రజలకు వివరిస్తామని రాబోయే ఎన్నికల్లో ప్రజలు బీజేపీ బుద్ధిచెప్పే కాలం దగ్గరపడ్డదని అన్నారు.

### నూతన వధూవరులను ఆశీర్వాదించిన

## కేడీసీసీ బ్యాంక్ వైస్ చైర్మన్ పింగిలి రమేష్



**జమ్మికుంట, ఆగస్టు 14 (నినాదం):** ఇల్లందకుంట మండలం చిన్నకోమటిపల్లి గ్రామానికి చెందిన చిట్ల మమత-శ్రీనివాస్ కుమార్తె అఖిల-కార్తీక్ వివాహం జమ్మికుంట పట్టణంలోని స్వాతి గార్డెన్స్ జరగగా వివాహానికి హాజరై నూతన వధూవరులను కేడీసీసీ బ్యాంక్ వైస్ చైర్మన్ పింగిలి రమేష్ ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కేడీసీసీ బ్యాంక్ వైస్ చైర్మన్ పింగిలి రమేష్,మాజీ వైస్ ఎంపీపీ చుక్కా రంజిత్, మాజీ సర్పంచ్ రాజ్ కుమార్, హుజూరాబాద్ నియోజకవర్గ బిఆర్ఎస్ యూత్ ఇంచార్జ్ జెకె ,అఖిల్,చందు నాగరాజు,తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తిరంగా ర్యాలీ..

### జాతీయ జెండాలతో దేశభక్తిని చాటిన యువకులు.



**జమ్మికుంట, ఆగస్టు 14 (నినాదం):** హుజూరాబాద్ మున్సిపల్ పరిధిలోని 13వ వార్డు ఇందిరా నగర్ కాలనీకి చెందిన యువకులు ఆపరేషన్ సింధూర్ విజయం పట్ల సైనికుల శౌర్యాన్ని ప్రదర్శిస్తూ దేశ సమగ్రత కొరకు జాతీయ జెండాలు చేత భూమి వాహనాలపై తిరుగుతూ తిరంగా ర్యాలీ నిర్వహించారు. భారత్ మాతాకీ జై, జై జవాన్ జై కిసాన్ ప్రధాని మోడీకి జై అంటూ యువకులు స్వచ్ఛందంగా ద్విచక్ర వాహనాలపై జాతీయ జెండాలు చేత భూని పెద్ద ఎత్తున పట్టణంలో తిరుగుతూ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 13వ వార్డుకు చెందిన యువకులు తిరుపతి, చెతర్ సింగ్, హీరా సింగ్, వంశీ, అనిల్, ధారాసింగ్, బచ్చన్ సింగ్, సాయి అనిల్ గుర్దయాల్ సింగ్, నాగరాజు, జీత్ సింగ్, రాజేష్ సింగ్, అజయ్, ఎం అనిల్ బలరాం రంజిత్ సింగ్, రవీందర్ సింగ్, జాన్సన్, బల్జిత్ సింగ్, గోవింద్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ సమస్యలపై ప్రణవ్‌కు వినతి


### పరిష్కరించాలని కోరిన కాంగ్రెస్ కార్యకర్త మద్దుల ప్రశాంత్




**జమ్మికుంట, ఆగస్టు 14 (నినాదం):** వీణవంక మండల పరిధిలోని లస్మక్కపల్లి గ్రామంలో నెలకొన్న సమస్యలపై ఆ గ్రామ కాంగ్రెస్ కార్యకర్త మద్దుల ప్రశాంత్ పటేల్ ఆధ్వర్యంలో కార్యకర్తలు నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి వొడితల ప్రణవ్ ను కలిశారు. గురువారం ఆయనకు వినతి పత్రం సమర్పించారు. సమస్యలను పరిష్కరించాలని కోరారు. గ్రామంలో పలు చోట్ల సీసీ రోడ్ల నిర్మాణాలతో పాటు సెంట్రల్ లైటింగ్, బోరు వంటి మౌలిక సదుపాయాలను కల్పించాలని విన్నవించారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలోనే ప్రజా సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని, త్వరలో గ్రామ అన్ని సమస్యలు పరిష్కారమవుతాయని యువనాయకుడు మద్దుల ప్రశాంత్ పటేల్ ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రణవ్ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎగరనుందని, గ్రామాలు అభివృద్ధి దిశగా ముందుకెళ్తాయని ప్రశాంత్ పేర్కొన్నారు.

## 21న సీఎం చేతులు మీదుగా ఇందిరమ్మ ఇండ్లు ప్రారంభం

### ఏర్పాట్లు పరిశీలించిన ఐడీసీ చైర్మన్ మువ్వా, ఎమ్మెల్యే జారె, ఎస్పీ





**దమ్మపేట, ఆగస్టు 14(నినాదం):** చంద్రుగొండ మండలం బెండలపాడు గ్రామంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా నిర్మించిన ఇందిరమ్మ ఇళ్లను తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఈనెల 21న ప్రారంభించనున్నారు. ఈ క్రమంలో అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారె ఆదినారాయణ, రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వ విజయ్ బాబు, జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ జిల్లా స్థాయి ఉన్నతాధికారులతో కలిసి పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లను గురువారం పరిశీలించారు. ఈ క్రమంలో సభా ప్రాంగణంలో వసతులు, భద్రతా చర్యలు, ప్రజా సౌకర్యాలపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.